RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

సంపుటి - 01 సంచిక - 333 పేజీలు - 04 వెల - 05/- గురువారం15 ఆగష్టు 2024

# సంతకం చేశాకే ఇంటికి వెళ్లాలి..

**వెయిటింగ్‌లో ఉన్నవారికి షాకిచ్చిన డీజీపీ**

**అటెండెన్స్ ఉండాల్సిందే**

**10 గంటల నుంచి ఆఫీసులో ఉండాల్సిందే**


**16 మంది ఐపీఎస్‌లకు మెమోలు జారీ**



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 14: : వెయిటింగ్?లో ఉంటూ హెడ్ క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండని ఐపీఎస్? అధికారులకు ఏపీ డీజీపీ ద్వారకా తిరులమరావు మెమో ఇచ్చారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు డీజీపీ ఆఫీసులో ఉండాలని బుధవారం ఆదేశాలు జారీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేయాలని పేర్కొన్నారు. మొత్తం 16మంది సీనియర్ ఐపీఎస్ అధికారులకు ఏపీ డీజీపీ ఆదేశాలు అందాయి. ఇక.. వెయిటింగ్?లో ఉన్న సీనియర్ ఐపీఎస్‌లలో పీఎస్సార్ ఆంజనేయులు, సునీల్ కుమార్, సంజయ్, క్రాంతి రాణా, కొల్లి రఘురామిరెడ్డి, అమ్మిరెడ్డి, విజయరావు, విశాల్ గున్ని, రవిశంకర్ రెడ్డి, రిషాంత్ రెడ్డి, రఘువీరారెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, జాషువా, కృష్ణకాంత్ పటేల్, పాలరాజు వంటి వారున్నారు.

# నాది రెడ్ బుక్ మాత్రమే కాదు.. ఓపెన్ బుక్ కూడా

**: మంత్రి లోకేశ్**



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 14: : రెడ్ బుక్ పేరుతో వైసీపీ నేతలే లక్ష్యంగా దాడులు చేస్తున్నారంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్, ఆ పార్టీ నేతలు చేస్తున్న ఆరోపణలపై విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కౌంటర్(%వీఅఅఅర్‌వతీ ఛ్తుతీు ాశీనివంష్ట%) ఇచ్చారు. తనది రెడ్ బుక్ మాత్రమే కాదు.. ఓపెన్ బుక్ కూడా అంటూ జగన్‌ను ఉద్దేశిస్తూ ఎక్స్(ట్విటర్) వేదికగా ఆయన ట్వీట్ చేశారు. "నీలా నాకు క్విడ్ ప్రోకో, మనీ లాండరింగ్ వ్యవహారాలు, సీబీఐ కేసులు లేవు. విదేశాలకు వెళ్లాలంటే కోర్టు అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదు. బాధ్యత గల రాష్ట్ర మంత్రిగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అనుమతితోనే విదేశాలు వెళ్లాను. గత ఎన్నికల్లో ఏపీ ప్రజలు కొట్టిన దెబ్బ నుంచి కోలుకోవడానికి నీకు కొంత టైమ్ పడుతుంది. సరే కానీ బాబాయ్(వివేకా)ను హత్య చేసింది ఎవరో చెప్పే దమ్ము నీకు ఉందా జగన్" అంటూ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. మరోవైపు గత ఐదేళ్ల జగన్ మోహన్ రెడ్డి పాలనలో విద్యారంగం భ్రష్టు పట్టిందని మంత్రి లోకేశ్ మండిపడ్డారు. దాని సమూల ప్రక్షాళన దిశగా సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో అడుగులు వేస్తోందని మంత్రి చెప్పుకొచ్చారు. సెప్టెంబర్ 5న గురుపూజోత్సవం సందర్భంగా రాజకీయాలకు అతీతంగా ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు లోకేశ్ వెల్లడించారు. ఈ మేరకు విద్యాశాఖ న్నతాధికారులు, విద్యారంగ నిపుణులతో ఎంపిక కమిటీ ఏర్పాటు చేస్తూ జీవో నంబర్ 343ని విడుదల చేసినట్లు చెప్పారు. ప్రముఖ విద్యావేత్త, శాసనమండలి మాజీ సభ్యుడు రాము సూర్యారావుని కమిటీ సభ్యుడిగా నియమించినట్లు వెల్లడించారు. ఏపీలో విద్యారంగాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలన్న సంకల్పానికి రాష్ట్ర ప్రజలంతా తమ వంతు సహకారం అందించాలని మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు.



2లో

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి ప్లాన్ ఇదేనా..?

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలి



2లో

-స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధులకు నివాళు లర్పించాలి.

-జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య తెలుగువారు కావడం గర్వకారణం.

-స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రేపు 100 అన్న క్యాంటీన్లు ప్రారంభం.

-గ్రామస్థాయి కార్యకర్తలతో టెలికాన్ఫరెన్స్ లో టీడీపీ అధినేత, సీఎం నారా చంద్రబాబు నాయుడు.

# వల్లభనేని వంశీకి హైకోర్టులో ఊరట..!



ఆంధ్రప్రదేశ్ అమరావతి ఆగస్టు 14:
ఏపీ హైకోర్టులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఊరట లభించింది. వంశీ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ విచారణలో.. ఆయనకు అనుకూలంగా తీర్పు వచ్చింది. అయితే గన్నవరం టీడీపీ కార్యాలయం దాడి కేసులో వల్లభనేని వంశీ అనుచరులను అరెస్ట్ చేసిన పోలీసులు..ఆయనను కూడా అరెస్ట్ చేయాలనీ భావించారు. కానీ వల్లభనేని వంశీ ఎక్కడ ఉన్నాడు అనే సమాచారం పోలీసులకు లేదు.
కానీ ఈ కేసులో వల్లభనేని ఆంధ్రప్రదేశ్ హై కోర్టులో ముందస్తు బెయిల్ దాఖలు చేసాడు. అయితే తాజాగా వంశీ పిటిషన్ పై విచారణ జరిపిన ఏపీ హైకోర్టు.. ఈ నెల 20 వరకు ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. అదే విధంగా కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులకు ఆదేశం ఇచ్చింది. కోర్టు తీర్పుతో వల్లభనేని వంశీకి ఊరట లభించింది. అలాగే ఈ పిటిషన్ పై తదుపరి విచారణను ఈ నెల 20కి వాయిదా వేసింది న్యాయస్థానం.

# జగన్ అక్రమాస్తుల కేసు విచారణ నుంచి తప్పుకున్న జస్టిస్ సంజయ్ కుమార్.!



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 14: :
వైసీపీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ అక్రమాస్తుల కేసు విచారణలో కీలక పరిణామం చోటు చేసుకుంది. సుప్రీంకోర్టులో అక్రమాస్తుల కేసు విచారణ నుంచి జస్టిస్ సంజీవ్ కుమార్ తప్పుకున్నారు. భారతీ సిమెంట్స్, జగతి పబ్లికేషన్స్, ఎంపీ విజయసాయిరెడ్డికి వ్యతిరేకంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ దాఖలు చేసిన కేసుల విచారణ నుంచి తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. సీబీఐ, ఈడీ కేసులను విడివిడిగా లేదా సమాంతరంగా విచారించినప్పటికీ సీబీఐ కేసుల్లో తీర్పు తర్వాతే ఈడీ కేసుల్లో తీర్పు ఇవ్వాలని 2022 నవంబర్‌లో తెలంగాణ హైకోర్టు తుది తీర్పు ఇచ్చింది. దీన్ని సవాల్ చేస్తూ గత ఏడాది మే నెలలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.దీనిపై ఇవాళ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలు వినిపించేందుకు ఇరుపక్షాల న్యాయవాదులు సిద్ధం అయిన నేపథ్యంలో విచారణ నుంచి తాను తప్పుకుంటున్నట్లు సీనియర్ న్యాయమూర్తి, జస్టిస్ సంజీవ్ ఖన్నాకు జస్టిస్ సంజీవ్ కుమార్ చెప్పారు. దీంతో జస్టిస్ సంజీవ్ కుమార్ లేని ధర్మాసనం ముందు పిటిషన్‌ను లిస్ట్ చేయాలంటూ జస్టిస్ సంజీవ్ ఖన్నా ఈడీని ఆదేశించారు. సెప్టెంబర్ మ్నొదటివారంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు మరో ధర్మాసనం ఎదుట లిస్ట్ చేయాలంటూ కోర్టు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

# జగన్ ఎప్పటికీ అధికారంలోకి రాలేరు.!

**- పీసీసీ అధ్యక్షురాలు**

**షర్మిల సంచలన వ్యాఖ్యలు.**

**-జగన్ మళ్లీ అధికారంలోకి రావడం కల్లేనని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు.**

**-ఒక్కఛాన్స్ పేరిట ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చినా దాన్ని నిలబెట్టుకోలేకపోయారని ఆమె విమర్శించారు.**

**-మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ ప్రగల్బాలు పలుకుతున్నారని ఎద్దేవా**



ఆంధ్ర ప్రగతి విజయవాడ ఆగస్టు 14:జగన్ మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీతో చర్చలు జరిపారని వస్తున్న వార్తలు అబద్ధమని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి వ్యాఖ్యానించారు. ఇందులో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేశారు. విజయవాడ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఒక సముద్రమని.. పిల్ల కాలువలన్నీ ఎప్పటికైనా సముద్రంలో కలవాల్సిందేనని ఎద్దేవా చేశారు. జగన్ వస్తే బాగుండు అని కొంతమంది చెప్పుకుంటున్నారు. జగన్ మళ్లీ ఎందుకు రావాలో చెప్పాలని ప్రశ్నించారు. మళ్లీ రూ.10 లక్షల కోట్లు అప్పులు చేయడానికి రావాలా? అని నిలదీశారు. పోలవరంతో సహా రాష్ట్రాన్ని తాకట్టు పెట్టడానికి మళ్లీ రావాలా? అన్నారు. మద్యపాన నిషేధం అని చెప్పి ప్రజల ప్రాణాలు తీయడానికి మళ్లీ రావాలా? అని ప్రశ్నించారు. **మిగతాది 2లో...**

# జగన్ రెడ్డి ఐదేళ్లలో చేసిన మంచి భూ కబ్జాలు.. హత్యలా.?



2లో

-కల్తీ మద్యంతో ఆడకూతుళ్ల తాళి బొట్లు తెంచాడు.

-ఇసుక దోపిడీ కారణంగా భవన నిర్మాణ కార్మికుల ఆకలి చావులు.

-జగన్ రెడ్డిపై మంత్రి అనగాని ఫైర్.

# హజ్ యాత్ర -2025 కు దరఖాస్తు చేసుకోండి.!

## -దరఖాస్తులన్నీ ఆన్లైన్ లోనే స్వీకరణ. -సెప్టెంబర్ 9వ తేదీ వరకు గడువు.

## -ఏపీ మైనార్టీ సంక్షేమ న్యాయశాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్.


ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 14: :
హజ్ యాత్ర కోసం హజ్ కమిటీ ఆఫ్ ఇండియా హజ్-2025 కు ఆన్‌లైన్ దరఖాస్తు నమోదును ఈనెల 13వ తేదీ నుండి ప్రారంభించిందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ,న్యాయశాఖ మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు.హజ్ దరఖాస్తుల ఫారమ్‌లను పూరించడానికి చివరి తేదీ సెప్టెంబర్ 9వ తేదీ వరకు కేంద్ర హజ్ కమిటీ నిర్ణయించిందని తెలిపారు.
హజ్ యాత్ర కోసం దరఖాస్తులు అన్నీ ఆన్‌లైన్ ద్వారా మాత్రమే స్వీకరించబడతాయని వెల్లడించారు.రాష్ట్రానికి చెందిన హజ్ యాత్రికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని,నిర్ణీత గడువు ప్రకారం సమయానికి హజ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి యాత్రికుడు తన మెషిన్ రీడబుల్ ఇండియన్ ఇంటర్నేషనల్ పాస్‌పోర్ట్ వ్యాలిడిటీ హజ్ దరఖాస్తు ముగింపు తేదీకి ముందే జారీ చేయబడి ఉండాలని, 15-01-2026 వరకు చెల్లుబాటు అయ్యేలా ఉండాలని తెలిపారు. వయస్సు వయో పరిమితి లేదని,అయితే శిశువుల ప్రయాణం ఉచితం కాదని,పూర్తి విమాన ఛార్జీలో 10% వసూలు చేయబడుతుందని పేర్కొన్నారు.
2 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న దరఖాస్తుదారుకు వయోజన యాత్రికుడుగా ఛార్జీ విధించబడుతుందన్నారు.హజ్ కమిటీ ఆఫ్



ఇండియాద్వారా హజ్‌కు అర్హత జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే ఉంటుందని తెలిపారు.మెహ్రామ్ లేకుండా కేటగిరీలో, 45 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు గల స్త్రీలు 4 లేదా అంతకంటే ఎక్కువ మంది మహిళల సమూహాలలో ప్రయాణించడానికి నిబంధనల ప్రకారం అనుమతించబడతారని తెలిపారు.హజ్ 2025 కవర్ సైజులో కనీసం ఒకరు, గరిష్టంగా ఐదుగురు పెద్దలు ఇద్దరు శిశువులు ఉండవచ్చునని తెలిపారు హజ్-2025కు
ఎంపికైన హజ్ యాత్రికులు మెడికల్ స్క్రీనింగ్ మరియు ఫిట్‌నెస్ సర్టిఫికేట్ సమర్పించాల్సి ఉంటుందన్నారు. అంతేకాకుండా, యాత్రికులు ఎంబార్కేషన్ పాయింట్‌కి ప్రాధాన్యతా క్రమంలో రెండు ప్రాధాన్యతలను ఇవ్వాలని మరియు యాత్రికుల బస వ్యవధి 40-45 రోజుల వరకు ఉండవచ్చునని తెలిపారు.హజ్ కమిటీ ఆఫ్ ఇండియా హజ్-2024 నుండి ప్రత్యేక 'హజ్ సువిధ' యాప్‌ను ప్రారంభించిందని తెలిపారు.దరఖాస్తుల పరిశీలనను, యాత్రకు సంబంధించి ఇతర వివరాలను తెలియజేయడం,యాత్రకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల కల్పన విషయాలు తెలియపరిచేందుకు సులభతరం చేయడం కోసం భారతీయ హజ్ చేపట్టిన చర్యలతో యాత్రికులకు ఎక్కువ సౌలభ్యం,సౌకర్యాన్ని అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.సమాచార సాంకేతికతను ఉపయోగించాలనే లక్ష్యంతో ఆన్లైన్ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.దరఖాస్తుదారులు హజ్ కమిటీ సైట్ www.hajcommittee.gov.in / www.apstatehaj-committee.comలో ఆన్‌లైన్ దరఖాస్తులను సమర్పించడానికి మరియు . రాష్ట్ర హజ్ కమిటీ ద్వారా సహాయాన్ని, వ్యక్తిగతంగా లేదా టోల్ ఫ్రీ నెం.1800-4257873, 0866- 2471786 లేదా మెయిల్ ద్వారా: aphajcommittee@gmail.com. పొందవచ్చునని తెలిపారు.ఏపీ నుంచి హజ్ యాత్రకు వెళ్లాలనుకునే యాత్రికులు అందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్ ఎమ్ డి ఫరూక్ కోరారు.

# రూ 5 లకే కడుపు నింపే అన్నక్యాంటీన్లకు రూ.1 కోటి విరాళం అందించిన నారా భువనేశ్వరి.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 14:
రాష్ట్రంలో రేపటి నుండి ప్రారంభంకానున్న అన్నక్యాంటీన్లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి విరాళం అందించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున రూ.1 కోటి విరాళాన్ని ప్రభుత్వానికి అందించారు. ఈ మేరకు కోటి రూపాయల చెక్కున ఉండవల్లి నివాసంలో మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణకు అందించారు. పేదల కడుపునింపేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అన్నక్యాంటీన్లు ఎంతో గొప్ప కార్యక్రమం అని ఈ సందర్భంగా భువనేశ్వరి అన్నారు. పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అనేది స్వర్గీయ ఎన్టీఆర్ నినాదమని ఆమె గుర్తు చేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదల ఆకలి తీర్చడానికి తలపెట్టిన ఈ కార్యక్రమానికి తన వంతు మద్ధతుగా ఉండాలనే ఉద్దేశ్యంతో విరాళం అందించినట్లు పేర్కొన్నారు. రూ.5 లకే కడుపు నింపడం అనేది ఎంతో గొప్ప కార్యక్రమం అని, పేదలకు, రోజు కూలీలకు, కార్మికులకు ఈ అన్న క్యాంటీన్లు ఎంతో ఉపయోగపడతాయని భువనేశ్వరి అభిప్రాయపడ్డారు. పేదల జీవన ప్రమాణాలు పెరిగేలా సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వానికి భువనేశ్వరి ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. ఎన్ని సంక్షేమ పథకాలున్నా పేదల కడుపు నింపే అన్నక్యాంటీన్ లాంటి కార్యక్రమం మహోన్నతమైనది అన్నారు. పేదల సేవలో మరిన్ని మంచి కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టాలని భువనేశ్వరి ఆకాంక్షించారు.




# జగన్ రెడ్డి ఐదేళ్లలో చేసిన మంచి భూ కబ్జాలు.. హత్యలా.?

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 14:
గత ఎన్నికల్లో ప్రజలు చెంప చెళ్లుమనిపించేట్లు తీర్పు ఇచ్చినా గానీ పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి ఆలోచనల్లో ఎటువంటి మార్పు రాలేదని రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. తానేదో ఎంతో మంచి చేస్తే ప్రజలు పొరపాటున ఓడించారన్నాంటూ జగన్ మాట్లాడుతున్నారని, భూములను కబ్జా చేయడం...ప్రశ్నించిన వారిని చంపేయడమే జగన్ రెడ్డి చేసిన మంచినా అని ప్రశ్నించారు. జగన్ అంతగా ప్రజలకు మంచి చేసి ఉంటే వైసీపీని ఎందుకు అత్యంత ఘోరంగా 11 సీట్లకే పరిమితం చేశారని అడిగారు. మద్య నిషేధం చేస్తానని చెప్పి కల్తీ మద్యంతో వేలాది మంది ఆడపడుచుల తాళిబోట్లు తెంచిన సంగతిని ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. ఇసుక దోపిడీ కారణంగా పనుల్లేక ఆకలితో చనిపోయిన భవన నిర్మాణ కార్మికులు కూడా ప్రజలకింకా గుర్తు ఉన్నారన్నారు. అధికారంలోకి వచ్చినే నిమిషాల్లోనే సీపీఎస్ ను రద్దు చేస్తానని హామీనిచ్చి ఐదేళ్ల పాటు వారిని నిలువునా ముంచిన సంగతిని ఉద్యోగులు ఇంకా మరిచిపోలేదన్నారు. ఇచ్చిన హామీల్లో కేవలం 13 శాతం మాత్రమే అమలు చేసి ద్రోహం చేసినందునే ప్రజలు జగన్ రెడ్డికి కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా ఇంటికి పరిమితం చేశారని ఎద్దేవా చేశారు. నీ పరిపాలనలో రాష్ట్రం దివాళా తీసింది వాస్తవం కాదా జగన్ రెడ్డి అని మంత్రి అనగాని ప్రశ్నించారు. జగన్ హయాంలో ఉద్యోగులకు మొదటి తేదీనే ఎప్పుడైనా జీతాలు వచ్చాయా అని అడిగారు. కూటమి ప్రభుత్వ అటు ప్రజలతోపాటు ఇటు ఉద్యోగులు కూడా సంతోషంగా ఉన్నారన్నారు. సుపరిపాలనకు మారుపేరైన మా ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెడతామని అన్నారు. ఇచ్చిన హామీలకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. మా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఐదు హామీలపై సంతకాలు చేశారని, మిగిలిన హామీలు కూడా అమలవుతాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.



# జగన్ ఎప్పటికీ అధికారంలోకి రాలేరు.!

(మొదటి పేజి తరువాయి)ప్రాజెక్టు గేట్లు కొట్టుకు పోతుంటే కనీసం రిపేర్లు చేయలేదు, ఇందుకే జగన్ మళ్లీ రావాలా? అని నిలదీశారు. ధరల స్థిరీకరణ నిధి అని చెప్పి మళ్లీ మోసం చేయడానికి రావాలా? అని మండిపడ్డారు. జగన్ మోహన్ రెడ్డి ఎప్పటికి అధికారంలోకి రాలేరని షర్మిల స్పష్టం చేశారు. ఒక్కఛాన్స్ పేరిట ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చినా దాన్ని నిలబెట్టుకోలేకపోయారని ఆమె విమర్శించారు. మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ ప్రగల్భాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఏం చేశారని మళ్లీ జగన్ రావాలని ఆమె ప్రశ్నించారు. విశాఖ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎందుకు పోటీ చేయ్యలేదని ప్రశ్నించారు. భారీ మెజారిటీతో గెలిచి ఎందుకు ధైర్యం చేయలేదన్నారు. బొత్స అనే వాడు నిండు సభలో విజయమ్మను అవమానించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితమయ్యిందని విమర్శించారు. పెండింగ్ బిల్లులు చెల్లించక ఆస్పత్రులు అల్టిమేటం ఇచ్చాయని మండిపడ్డారు. గతేడాది సెప్టెంబర్ నుంచి ఆరోగ్యశ్రీకి నిధులు ఆపేశారని విమర్శించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం రూ.1,600 కోట్ల ఆరోగ్రశ్రీ బిల్లులను పెండింగ్ పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీపై కూటమి ప్రభుత్వం తక్షణం స్పందించాలని కోరారు. అలాగే ఆస్పత్రుల యాజమాన్యాలను ప్రభుత్వం చర్చలకు పిలవాలని షర్మిల డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి ప్లాన్ ఇదేనా..?

ఆంధ్ర ప్రగతి ఆమరావతి, ఆగష్టు 14:
అసెంబ్లీ ఎన్నికల తరువాత ఏపీలో జరుగుతున్న తొలి ఎన్నిక విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక. ఈ ఎన్నిక ఏపీ పాలిటిక్స్‌లో రోజు రోజుకి క్యూరియాసిటీని పెంచేస్తోంది.పైకి వైసీపీకే విజయం దక్కే ఛాన్స్ ఉన్నట్లు కనిపిస్తున్నా.. లోలోపల మాత్రం వేరే టాక్ వినిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో కని విని ఎరుగని రీతిలో విజయ బావుటా ఎగురవేసిన కూటమి.. అనూహ్యంగా విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల బరి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించింది. తాము ఈ ఎన్నికల బరిలో నిలవడం లేదని స్పష్టం చేశారు కూటమి తరఫున చంద్రబాబు. దీంతో ఈ ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ విజయం ఖాయం అని అంతా భావిస్తున్నారు. కానీ ఇక్కడే అసలు ట్విస్ట్ ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మరి ఆ ట్విస్ట్ ఏంటి? ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ కూటమి ఏం చేయబోతోంది? పొలిటికల్ అనలిస్టులు ఏం అంచనా వేస్తున్నారు.? విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి ఈ ఎన్నికపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ ఎన్నికకు సంబంధించి తమకు అవసరమైన బలం ఉండటంతో.. తమ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణను ప్రకటించారు వైసీపీ అధినేత జగన్. మరోవైపు.. తాము ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని కూటమి తరఫున టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు ప్రకటించారు. కానీ, ఇందులోనే ఒక మతలబు ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.
ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ కూటమి దూరమవడంతో బొత్స ఎన్నిక ఏకగ్రీవం అవుతుందని అందరూ అంచనా వేశారు. కానీ, బొత్సకు పోటీగా స్వతంత్ర అభ్యర్థిగా షఫీ ఉల్లా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల ప్రక్రియ ఆగష్టు 13వ తేదీతోనే




ముగియగా.. 14న స్క్రూటినీ.. 16వ తేదీ వరకు ఉపసంహరణకు అవకాశం ఉంది. అయితే, స్వతంత్ర్య అభ్యర్థి విత్ డ్రా చేసుకునే అవకాశాలైతే కనిపించడం లేదు. దీంతో బొత్స ఎన్నిక ఏకగ్రీవం అయ్యే ఛాన్స్ దాదాపుగా లేనట్లే.
ఇదిలాఉంటే.. ఇండిపెండెంట్ అభ్యర్థి షఫీకి కూటమి సపోర్ట్ ఇచ్చే అవకాశం ఉందని పొలిటికల్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. డైరెక్ట్‌గా పోటీ చేయకపోయినప్పటికీ.. ఇండిపెండెంట్ అభ్యర్థికి మద్ధతు ఇచ్చి.. వైసీపీకి ఝలక్ ఇచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. కూటమి ఓట్లు ఇండిపెండెంట్ అభ్యర్థికి వేయించడంతో పాటు.. మరింత మందిని కూడగట్టి బొత్సకు షాక్ ఇచ్చే ఛాన్స్ కూడా ఉందని అభిప్రాయపడుతున్నారు.
వాస్తవానికి విశాఖ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీల బలాబలాలు చూసుకుంటే.. మొత్తం 841 ఓట్లు ఉండగా.. అందులో వైఎస్సార్‌సీపీకి 615 ఓట్లు, టీడీపీ, జనసేన, బీజెపీకి కలిపి 215 ఓట్లు ఉన్నాయి. 11 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఒకవేళ టీడీపీ నేతృత్వంలోని కూటమి ఎన్నికల్లో పోటీకి దిగితే.. బలం లేకపోయినా పోటీ పెట్టారని.. ప్రలోభాలకు గురి చేశారని వైసీపీ నేతలు పెడబొబ్బలు పెట్టడం ఖాయం. ఈ నేపథ్యంలోనే నైతికంగా పోటీ నుంచి తప్పుకున్న కూటమి.. పరోక్షంగా ఇండిపెండెంట్ అభ్యర్థికి సపోర్ట్ ఇచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని అంచనా వేస్తున్నారు. ఒకవేళ ఇదే జరిగితే.. బొత్స ఇక ఇంటిదారి పట్టడం ఖాయం అని విశ్లేషిస్తున్నారు.ఈ వాదన ఇలా ఉంటే.. చంద్రబాబు అలా చేయరని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. సంఖ్యా పరంగా బలం తక్కువగా ఉందని.. అనైతిక పద్దతులు వద్దనే ఉద్దేశ్యంతోనే పోటీ నుంచి కూటమి తప్పుకుంటుందని చెబుతున్నారు. ఒకవేళ ఈ ఎన్నికల్లో వైసీపీకి షాక్ ఇవ్వాలనుకుంటే.. కూటమి తరఫునే అభ్యర్థిని నిలబెట్టేవారు కదా? అని అభిప్రాయపడుతున్నారు.
ఎవరి అభిప్రాయాలు, ఎవరి విశ్లేషణలు ఎలా ఉన్నప్పటికీ.. ఈ ఎన్నిక ఎన్ని ట్విస్టులు ఇస్తుందో తెలియాలంటే.. సెప్టెంబర్ 3వ తేదీ వరకు వేయిటింగ్ తప్పదు. ఆగష్టు 30న పోలింగ్ జరుగనుండగా.. సెప్టెంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఆ రోజున ఎవరి జాతకం ఏంటనేది తేలిపోతుంది.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలి

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 14:
హర్ ఘర్ తిరంగాలో భాగంగా ఇంటింటా జాతీయ జెండా ఎగరాలి. రేపు 78వ స్వాతంత్ర్యం దినోత్సవం జరుపుకుంటున్నాం. 2047 నాటికి వందేళ్ల ఉత్సవాలను జరుపుకుంటాం.
వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రప్రదేశ్, విజన్-2047 లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకెళ్తున్నాయి.
ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరేసి యువత, ప్రజల్లో దేశభక్తిని పెంపొందించాలి. సమరయోధులకు నివాళులర్పించాలి.
దేశాభివృద్ధిలో ప్రజల్ని భాగస్వామ్యం చేయాలి. అన్ని కులాలు, మతాలు, ప్రాంతాలు సమానమన్న అభిప్రాయాన్ని తీసుకురావాలి.
జాతీయ జెండాను రూపకర్త మన తెలుగువారైన పింగళి వెంకయ్య. ఇది తెలుగుజాతికి గర్వకారణం.
దేశానికి స్వాతంత్ర్యం అనంతరం అంచలంచలుగా దేశాన్ని నాయకులు అభివృద్ధి చేసుకుంటూ వచ్చారు...దాన్ని కొనసాగించడంతోపాటు మరింత ముందుకు తీసుకెళ్లాలి. జాతీయ స్ఫూర్తి ప్రతి ఒక్కరిలో ఇనుమడించాలి.
స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రేపే అన్నక్యాంటీన్లు ప్రారంభిస్తున్నాం. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. 16,347 పోస్టులతో డీఎస్సీ నిర్వహణకు ముందడుగు వేశాం.
దేశంలోనే మొదటి సారిగా నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టాం. ప్రజలకు ఉచిత ఇసుకను కూడా అందిస్తున్నాం. గత ప్రభుత్వ ఇసుక, మద్యంలో దోచేసింది. ఇసుక పాలసీపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది. ఉచితంగానే ఇసుకను అందిస్తున్నా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు.
నది నుండి ఇసుక తీయడానికి, సీనరేజ్, రవాణాకు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాలి...ఇసుకకు రూపాయి కూడా చెల్లించాల్సిన పనిలేదు. అన్ని సచివాలయాల్లో ఇసుక బుక్ చేసుకునే సదుపాయం త్వరలో కల్పిస్తాం. ఆన్ లైన్ ద్వారా ఇసుక బుక్



చేసుకునే సదుపాయం కల్పిస్తాం. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చుతాం. ఇప్పటికి 60 రోజుల పాలన పూర్తయ్యింది. రాష్ట్రం అన్ని రకాల సమస్యలు, ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. వాటి పరిష్కారంపై ఎక్కువ దృష్టి పెట్టాం.ప్రతి శనివారం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు, ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్నా. పార్టీ కోసం త్యాగాలు చేసినవారందరినీ ఆదుకునేందుకు నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తాం.
మెరిట్ ప్రకారం నామినేటెడ్ పోస్టులు కూడా త్వరలో ఇస్తాం...ఇప్పటికే దానికి సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోంది. జనసేన, బీజేపీలతో కలిసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉంది. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం కూడా సహకరిస్తోంది.
మొన్నటి ఎన్నికల్లో వైసీపీకి కేవలం 11 సీట్లు మాత్రమే వచ్చాయి. 2019 ఎన్నికల్లో 151 సీట్లు గెలిచిన వాళ్లు 11 సీట్లకు పరిమితం అయ్యారంటే ఏ విధంగా పరిపాలించారో అర్థం చేసుకోవచ్చు.
అందుకే మనం 1995 మోడల్ పరిపాలనను గుర్తు చేసుకోవాలి. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నాయకులు, కార్యకర్తలు ఆర్థికంగా బాగా నష్టపోయారు. గత ఐదేళ్లు నేను కూడా ఇబ్బందులు పడ్డాను. పార్టీ కోసం కార్యకర్తలు, నేతలు ఎన్నో త్యాగాలు చేశారు. మీ అందరికీ అందుబాటులో ఉంటాను. మనం మళ్లీ గెలవాలంటే నిత్యం ప్రజల్లో ఉండాలి. తిరిగి కోలుకోలేని పరిస్థితిలోకి వైసీపీ వెళ్లింది. ప్రతిపక్షంలో ఉన్నా అధికార పార్టీని సమర్థవంతంగా ఎదుర్కొని అధికారంలోకి వచ్చాం. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాష్ట్రాభివృద్ధికి కోసం వినియోగిద్దాం. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పరిపాలన సాగుతోంది.
గాడి తప్పిన రాష్ట్రాన్ని మళ్లీ బాగు చేయాలనే బలమైన సంకల్పంతో ఉన్నాం.
అధికారంలో ఉన్నాం కదా అని తప్పులు చేయకూడదు. పొలిటికల్ గవర్నెన్స్ ను దుర్వినియోగం చేస్తే ప్రజలు ఇష్టపడరు... మనం ప్రజల కోసం పనిచేయాలి. మనం చేసిన మంచి పనులే మనతో ఉంటాయి. కంటిన్యూగా అధికారంలో ఉండి అభివృద్ధి చేసుకుని రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలబెట్టుకోవచ్చు. సుపరిపాలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం15 ఆగష్టు 2024

# 162 సంచుల పిడిఎస్ రైస్ సీజ్

## 03 ముద్దాయిల అరెస్టు.

## -పిడిఎస్ రైస్ తరలిస్తున్న వాహనం స్వాదినం.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 14:
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా కి నంద్యాల తాలూకా పోలీసు స్టేషన్ పరిదిలో పీడీఎస్ రైస్ తరలిస్తున్నారనే రాబడిన సమాచారం మేరకు నంద్యాల హెడ్ క్వాటర్ నుండి తన సిబ్బందిని పంపి వెంకటేశ్వరపురం గ్రామము వద్ద పీడీఎస్ రైస్ లోడు కలిగిన ఏపీ 02 టీసీ-3962 వాహనమును పట్టుకొని నంద్యాల తాలూకా పోలీసు అదికారులకు 162 సంచులు ఉన్న వాహనంను అప్పగించగా తదుపరి చర్య నిమిత్తం కేసు నమోదు చేసి వాటిని స్వాదినం చేసుకొవడం జరిగింది. **ముద్దాయిల వివరాలు:** 1. చంద్ బాష ఊసేనాపురం గ్రామము, కర్నూల్ జిల్లా (బియ్యం ఓనర్) 2. మురలి మోహన్ రెడ్డి, తాండ్రపాడు గ్రామము, కర్నూల్ జిల్లా (లారీ ఓనర్) 3. గుజరాతీ విజయరాజు 42సం:, మేదరిగేరి, కర్నూల్ సిటి .

# హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించండి.

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 14:
ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా జిల్లాలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి హర్ ఘర్ తిరంగా కార్యక్రమంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ, మండల, నియోజకవర్గ, డివిజనల్ కేంద్రాలలో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ఉద్యోగులు,



ప్రముఖ వ్యక్తులను సమన్వయం చేసుకొని ర్యాలీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత ఫోటోలను హర్ ఘర్ త్రిరంగ వెబ్ సైట్‌లో అప్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని పర్యాటక అధికారిని ఆదేశించారు. ర్యాలీలో జాతీయ జెండాను మోస్తున్న ప్రజల ఫోటోలను అప్‌లోడ్ చేసేలా డిజిటల్ సహాయకులకు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని పాఠశాలలు, విద్యాసంస్థల్లో దేశభక్తి గీతాలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిఇఓ ను కలెక్టర్ ఆదేశించారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను అభినందిస్తూ స్వాతంత్ర్య వేడుకలకు ఆహ్వానించాలని కలెక్టర్ సూచించారు. రిజర్వాయర్లు, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులలో జెండాలు మోస్తు తిరంగా కార్యక్రమాలను నిర్వహించాలని ఫిషరీస్ జాయింట్ కలెక్టర్ ను ఆదేశించారు. ప్రతి ఇంటిపై మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేయాలని ఈ సందర్భంగా ప్రజలను కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ ప్రతి ఇంటిపై మువ్వన్నెల జాతీయ పతాకను ఎగురవేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పిలుపు నిచ్చారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అదే విధంగా ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు, జాతీయ జెండా ప్రాముఖ్యతను ప్రజలందరికీ తెలియజేసి వారిలో చైతన్యాన్ని కలిగించేందుకు ఊరూ వాడా హర్ ఘర్ తిరంగా ర్యాలీలను నిర్వహించుటలో జిల్లా కలెక్టర్లు కీలక భూమిక పోషించాలని సిఎస్ ఆదేశించారు.

# జిల్లా స్థాయి అభివృద్ధి కమిటీ చైర్ పర్సన్ గా డా. బైరెడ్డి శబరి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 14:
భారత ప్రభుత్వం గ్రామీణాభివృద్ది మంత్రిత్వశాఖ నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డా. బైరెడ్డి శబరి ని నంద్యాల జిల్లా స్థాయి అభివృద్ధి, సహకార పర్యవేక్షణ కమిటీ చైర్ పర్సన్ గా నియమించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆర్థిక సలహాదారు కళ్యాణి మిశ్రా ఆదేశాలు జారీ చేశారు. 18 వ లోక్ సభ పర్యవేక్షణలో జిల్లా స్థాయిలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగే అభివృద్ధి పనులను పర్యవేక్షణ చేసేందుకు, సహకారం అందించేందుకు కమిటీ నియమించింది. కేంద్రం పనుల పర్యవేక్షణ, సలహాల కోసం దిశ వెబ్ సైట్ ను కూడా ఏర్పాటు చేసింది. తనను దిశ కమిటీ జిల్లా పర్యవేక్షణ, సలహా కమిటీకి చైర్ పర్సన్ గా కేంద్ర ప్రభుత్వం నియమించడం పట్ల నంద్యాల ఎంపి శబరి హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి అధికారుల సహకారంతో నంద్యాల జిల్లాలో కేంద్ర ప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిధులు సక్రమంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటూ, కేంద్రం నుంచి ఎక్కువ నిధులు గ్రామాల అభివృద్ధి తీసుకోచ్చేలా కృషి చేస్తానని ఆమె చెప్పారు.

# నంద్యాల జిల్లా పోలీసు అడ్మినిస్ట్రేషన్ సిబ్బందితో సమీక్షాసమావేశం నిర్వహణ.

## -పోలీసు అదికారులకు సిబ్బందికి రావసిన బెన్ఫిట్స్ వివరాలపై ఆరా సకాలంలో అందించాలని ఆదేశాలు జారీ.

## -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 14:
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నంద్యాల జిల్లా పోలీసు అడ్మినిస్ట్రేషన్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఆ తర్వాత డిపిఓ కార్యాలయంలోని వివిద విభాగాలు అనగా అడ్మినిట్రేషన్ సెక్షన్ ,బడ్జెట్ సెక్షన్, పే సెక్షన్ ,జెనరల్ సెక్షన్,ఇన్ వర్డ్ ,ఔట్ వర్డ్ ,స్టోర్ మొదలగు అన్నీ విభాగాల సిబ్బందితో మాట్లాడి ఆఫీసుకు సంబందించిన రికార్డులు సరిగా ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకొని పై అన్నీ విభగాల గురించి సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బందికి అందవలసిన అన్నీ బెన్ఫిట్స్ సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అడ్మినిస్ట్రేషన్ అదికారులను ఆదేశించారు.

ఇన్ వర్డ్,అవుట్ వర్డ్ రిజిస్టర్స్ ను తపాలకు సంబందించిన రికార్డులు సరిగా ఉంచుకోవాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ సిబ్బంది యొక్క మెడికల్ బిల్లులకు సంబంధించిన వివరాలు తెలుసుకొని పెండింగ్ బిల్లులను త్వరగా క్లియర్ చేసి సిబ్బందికి టైంకు అందించాలని ,ఆఫీసు నందు పెండింగ్ ఉండకుండా చూసుకోవాలని ఆదేశించారు.

పోలీసు సిబ్బంది యొక్క ఏపీ గెలీ , జిపిఎఫ్ భద్రత పర్సనల్ లోన్ లకు సంబందించి అప్లై చేసుకున్నవారికి సకాలంలో లోన్ అందించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీసు సీనియారిటీకి సంబండిచిన రికార్డులను మరియు వారి ప్రమోషన్ కు సంబందించిన రికార్డులను ఎలాంటి అవకతవకకు తావులేకుండా జాగ్రతగా ప్రభుత్వ నిబందనల ప్రకారం ప్రమోషన్ వచ్చేలా రికార్డులు




ఉంచుకోవాలని ఆదేశించారు.
సిబ్బందికి అందవలసిన ఇంక్రిమెంట్ , ఎస్ ఎల్ ఎస్ ,మిస్సింగ్ క్రెడిట్స్ టి ఎ లు ,శాలరీ పెండింగ్ మొదలగునవి పెండింగ్ లో లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు జిల్లా పోలీసు అసిస్టెంట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ నిజాముద్దీన్ , సూపర్డెంట్ ఖాదర్ వలి, సూపర్డెంట్ కవిత ,ఎస్పీ సీసీ నాగరాజు, ఎస్పీ సీసీ రాఘవేంద్ర ,వివిద విభాగాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎంపి డా. బైరెడ్డి శబరి

## -పి ఎం రిలీఫ్ ఫండ్ మంజూరు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 14:
నంద్యాల జిల్లా గడివేముల మండలం కరిమద్దేల గ్రామానికి చెందిన సి. గాయత్రి తండ్రి వెంకటసుబ్బారెడ్డి అను బాధితురాలికి వేముకల్లో గుజ్జు తగ్గి అనారోగ్యంతో భాధపడుతూ ఇటీవల నంద్యాల ఎంపీ డా. బైరెడ్డి శబరి ని బాధితురాలు గాయత్రి తండ్రి సంప్రదించి వైద్య సహాయం చేయించాలని కోరారు. దీంతో వెంటనే స్పందించిన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డా. బైరెడ్డి శబరి ప్రధానమంత్రి సహాయ నిధి క్రింది రూ.3 లక్షలు మంజూరు చేయించి ఎంపి శబరి మానవత్వం చాటుకున్నారు. తన కూతురు గాయత్రి తమిళనాడు రాష్ట్రం వేలూరు క్రిస్టియన్ మెడికల్ కళాశాల, హాస్పిటల్ లో చికిత్స పొందుతూ డబ్బులు లేక ఆపరేషన్ ఆగిపోయిందని, తన కూతురు వైద్యం కోసం సహాయం చేయాలని ఎంపి బైరెడ్డి శబరి ని కోరగా ఆమె వెంటనే స్పందించి రూ.3 లక్షలు మంజూరు చేయించడం ఈ రోజు తన కూతురు గాయత్రి కి ఆపరేషన్ చేశారని తండ్రి వెంకటసుబ్బారెడ్డి చెప్పారు ఆపదలో ఉన్న తనకు అండగా నిలిచినఎంపీ శబరికి ఆయన ప్రత్యేక ధన్యవాదములు చెప్పారు.

# వైయస్సార్ నగర్ అభివృద్ధి చేసే బాధ్యత టిడిపిది

**-అభివృద్ధి నా ఇంటి కోసం కాదు నంద్యాల ప్రజల కోసం.**

**-కౌన్సిల్ సభ్యులు నంద్యాల అభివృద్ధికి సహకరించండి.**

**-కాల్వ పనులను పర్యవేక్షించిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 14:
నంద్యాల టౌన్ 38వ వార్డు వైయస్సార్ నగర్ నందు ఈరోజు ప్రారంభమైన డ్రైనేజీ కాలువ పనులను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ స్వయంగా వైయస్సార్ నగర్ కు వెళ్లి పనులను పర్యవేక్షించడం జరిగింది. కాల్వ పనులను పర్యవేక్షించడానికి వస్తున్నాడని తెలుసుకున్న వార్డు ప్రజలు ఘనంగా ఎన్ఎండి ఫిరోజ్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. నంద్యాల నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలను టౌన్ లను అభివృద్ధి చేసే బాధ్యత టిడిపి ప్రభుత్వం తీసుకుంటుందని దీనికి అందరూ సహకరించాలని కోరారు. అలాగే కౌన్సిల్ సభ్యులు కౌన్సిల్ సమావేశంలో నంద్యాల అభివృద్ధి పనులకు బిల్లులు ఆపకుండా ఆమోదం తెలపాలని కౌన్సిల్ సభ్యులు నంద్యాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఎందుకంటే అభివృద్ధి నా ఇంటి కోసం కాదని నంద్యాల ప్రజల కోసం అని అది గమనించి అందరూ సహకరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు . అనంతరం వైయస్సార్ నగర్ లో ప్రారంభమైన డ్రైనేజీ కాలువల పనులను పర్యవేక్షించి వాటి గురించి అడిగి తెలుసుకున్నాడు.

ఈ కార్యక్రమంలో దేరెడ్డి శివనాగిరెడ్డి, తాటికొండ బుగ్గ రాముడు, మరాఠీ సూరి , అరుణాచలం ప్రసాద్ రెడ్డి , నాగరాజు, గౌస్, పటాన్ ఫిరోజ్, తాటికొండ మహేష్, సౌభాగ్య, ప్రసాద్ రెడ్డి, అనిల్ సింగ్, బాబురావు, ఇమామ్ హుస్సేన్, నాయక్ తదితరులు పాల్గొన్నారు



# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్.



ఆంధ్రప్రగతి నంద్యాల, ఆగస్టు 14:
నంద్యాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పరిశీలించారు. జాతీయ పతాక ఆవిష్కరణ మొదలు కొని కార్యక్రమం ఆద్యంతం వరకు చేస్తున్న ఏర్పాటులను కలెక్టర్ పరిశీలించారు. వేదిక బ్యాక్ డ్రాప్, పోలీస్ సాయి దళాల మార్చి ఫాస్ట్ ను స్వాతంత్ర సమర యోధుల సన్మాన తదితర ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. డి ఆర్ డి ఏ, డ్వామా వ్యవసాయం, స్త్రీసంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, గిరిజన సంక్షేమం, వైద్య ఆరోగ్యం, ఉద్యానం, సూక్ష్మ సేద్యం సివిల్ సప్లైస్, అగ్నిమాపక శకటాలను ప్రదర్శించనున్నారు. సంబంధిత శాఖలన్నీ కూడా తాము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఛాయా చిత్ర ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, జిల్లా ఎస్పీ అధి రాజ్ సింగ్ రాణా, డిఆర్వో పద్మజ, ఆర్డిఓ మల్లికార్జున్ రెడ్డి, సంబంధిత అధికారులు చేస్తున్న ఏర్పాట్లను కలెక్టరుకు వివరించారు.

# రెడ్ క్రాస్ ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ గా

## యోగ మాస్టర్ ఖండే ఆనంద్ గురూజీ నియామకం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 14: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవయవదానం చేసిన వారి అంత్యక్రియలకు కలెక్టర్ స్థాయి అధికారి హాజరు కావాలి అలాగే వారి అంత్యక్రియలకు కూడా తక్షణమే పదివేల రూపాయలు ఇవ్వాలంటూ అవయవదానంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న విషయం అందరికీ తెలిసిందే,

అందులో భాగంగా నంద్యాల ప్రాంతంలో మారుమూల ప్రాంతాల ప్రజలలో కూడా అవయవదానంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఇండియన్ రెడ్ క్రాస్ ప్రెసిడెంట్,గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీమతి జి రాజకుమారి ఆదేశాల మేరకు ప్రముఖ యోగ మాస్టర్ ఆయుష్ యోగ కేంద్రం నిర్వాహకులు కండే ఆనంద్ గురూజీ ని ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ నంద్యాల జిల్లా కోఆర్డినేటర్ గా నియామకం చేసినట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



కార్యాలయంలో కలెక్టర్ చేతుల మీదుగా ఆనంద కి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కేజీ గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నూతన జిల్లా నంద్యాలలో రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలు విస్తరింప చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అలాగే సభ్యత్వ నమోదు కు కూడా కృషిచేసి సంస్థను బలోపేతం చేయాలని, ప్రతి ఒక్కరూ కనీసం 20 మంది ప్యాట్రన్స్ సభ్యులను చేర్పించి గవర్నర్ అవార్డుకు అర్హత సాధించేలా కృషి చేయాలని తెలియజేశారు.

ఆనంద్ గురూజీ మాట్లాడుతూ ఆయుష్ యోగా కేంద్రం సభ్యుల సహకారంతో ఉచిత వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని నేటి నుండి ఆయుష్, రెడ్ క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో మారుమూల ప్రాంతాలకు కూడా వెళ్లి అక్కడి ప్రజలతో స్థానిక కమిటీలు వేసి ప్రతి ఒక్కరికి అవయవదానం పైన అవగాహన కల్పిస్తామని, అలాగే మేడం సూచించినట్టుగా రెడ్ క్రాస్ బలోపేతం కోసం మా వంతుగా భారీ సంఖ్యలో సాధారణ సభ్యత్వాలు, ప్యాట్రన్ సభ్యత్వాలు పెంచడానికి కృషి చేస్తామని తెలియజేశారు ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ గా నాపై నమ్మకం ఉంచి ఎన్నిక చేసిన జిల్లా కలెక్టర్ కు కర్నూలు, నంద్యాల జిల్లాల రెడ్ క్రాస్ చైర్మన్ లకు ధన్యవాదాలు తెలియజేశారు.

# మహానంది తహసిల్దార్ ను కలిసిన జనసేన నాయకులు.



ఆంధ్ర ప్రగతి మహానంది, ఆగస్టు 14:

మహానంది మండలం నూతన తహసిల్దార్ రమాదేవిని జనసేన మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం తాహసిల్దార్ ను జనసేన నాయకులు మారెడ్డి రామయ్య, మల్లిఖార్జున కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మండలంలోని పలు ప్రజా సమస్యల గురించి తహసిల్దార్ తో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో శివ,గురునాద్, విజయ్, హరి తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ క్విజ్ పోటీలు

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 14:

కళారాధన నంద్యాల ఆధ్వర్యంలో, నంద్యాల లయన్స్ క్లబ్, ఐఎంఏ ల సంయుక్త సహకారంతో దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని బుధవారం సీనియర్ విభాగంలో క్విజ్ పోటీలను రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ రవి కృష్ణ క్విజ్ మాస్టర్ గా, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శులు శ్రీకాంత్, రవి ప్రకాష్ ల సహకారంతో జరిగిన ఈ క్విజ్ పోటీలో 7 పాఠశాలల నుండి ఐదు మందితో కూడిన జట్లు పోటీ పడ్డాయి. దేశ స్వాతంత్ర ఉద్యమ చరిత్ర, గాంధీజీ జీవితం, క్రీడలు, సాంస్కృతిక రంగం, సైన్స్ అండ్ టెక్నాలజీ, చరిత్ర, సాహిత్యం వంటి అంశాలపై 9 రౌండ్లలో మూడు గంటలపాటు



సాగిన క్విజ్ పోటీలో విద్యార్థులు అబ్బురపరిచేలా సమాధానాలు చెప్పి ప్రతిభను చాటుకున్నారు.

ఆడియో రౌండ్ లో ఒకప్పటి ప్రముఖుల ఉపన్యాసాలు, వివిధ సంగీత పరికరాల సంగీతం వినిపించి అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పారు.పోటాపోటీగా సాగిన ఈ క్విజ్ లో స్వల్ప తేడాతో గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలవగా, లీడర్స్ మోడల్స్ స్కూల్ తృతీయ స్థానం,నాలుగవ స్థానంలో నిలిచి బాల అకాడమీ,రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ స్పెషల్ జ్యూరీ బహుమతులు సాధించారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆగస్టు 1వ తేదీ నుండి 15 రోజుల పాటు నిర్వహించిన వివిధ పోటీలలో పలు పాఠశాలలకు చెందిన దాదాపు 2600 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు గురువారం సాయంత్రం టౌన్ హాల్లో జరిగే ముగింపు ఉత్సవంలో బహుమతులు అందజేస్తారు. దేశ నాయకుల వేషధారణలు, సామాజిక చైతన్యం కలిగించే అంశాలపై వేషధారణ పోటీలు సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో ముగింపు ఉత్సవం లో నిర్వహిస్తారు.

# ముగిసిన శిక్షణా తరగతులు.



ఆంధ్ర ప్రగతి మహానంది, ఆగస్టు 14:

మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్లో ఎంపిడివో శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన మూడు రోజుల పాటు సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణా తరగతులు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.శానిటేషన్, సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్, వీధి దీపాల నిర్వహణ, చెత్త నుంచి సంపద తయారీ, వర్మీకంపోస్టు తయారీ విధానం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారని తెలిపారు.గ్రామాల్లో పారిశుధ్యంపై సర్పంచ్‌లు, కార్యదర్శులు దృష్టి సారించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈవో ఆర్ డి శివ నాగజ్యోతి, ఏపీవో మనోహర్, అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నేతలు ఎస్సీ, ఎస్టీ కమిషన్ ని ఎందుకు కలిశారు.?

## -మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 14:

వైసిపి నేతలు జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ని ఎందుకు కలిశారు? చెప్పిన అబద్ధాలే పదేపదే చెప్పడానికి సిగ్గనిపించడం లేదా? అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ పేరు కంటే జగన్ పేరు పెద్దగా ఉండడంతో అంబేద్కర్ వాదులు దాన్ని జీర్ణించుకోలేక జగన్ పేరు తొలగించారు. అంబేద్కర్ విగ్రహంపై చిన్న గీత కూడా పడలేదు. కానీ వైసీపీ నేతలు మాత్రం అంబేద్కర్ విగ్రహంపై దాడి జరిగినట్టుగా ఫేక్ ప్రచారం చేస్తున్నారు. వైసీపీ ఫేక్ ప్రచారంతో ఢిల్లీ స్థాయిలో మరోసారి పరువు దిగజార్చుకున్నారు. విదేశీ విద్యకు అంబేద్కర్ పేరు తొలగించి జగన్ తన పేరు



పెట్టుకున్నప్పుడు, వైసీపీ ఎమ్మెల్సీ దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంని దారుణంగా హత్య చేసినపుడు వైసీపీ నేతలు ఎస్సీ, ఎస్టీ కమిషన్ ని కలిసి ఉంటే దళిత జాతి హర్షించేది. వైసీపీ నీచ రాజకీయాలను దళిత సమాజం అసహ్యించుకుంటోంది.వైసిపి ఐదేళ్ల పాలనలో దళితులకు జరిగిన అన్యాయం ద్రోహం గతంలో ఎన్నడూ జరగలేదు, ఎస్సీ కార్పొరేషన్ ని నిర్వీర్యం చేశారు. సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు. దళితుల అసైన్డ్ భూములు లాక్కున్నారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాలను నిర్వీర్యం చేశారు. చంద్రబాబు పాలనలోనే దళితుల అభివృద్ధి అని దళిత సమాజం గుర్తించే కూటమికి గొప్ప విజయం అందించారు. వైసిపి ఫేక్ ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. వైసిపి నేతలు ఇకనైనా నీచ రాజకీయాలు మానుకోవాలి.

# శవరాజకీయం వైసీపీ నైజం..!

**-టీడీపీ నేత శ్రీను హత్యను ఖండిస్తున్నాను.**

**- నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.**

**- శ్రీను కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుంది. - బీసీ జనార్ధన్ రెడ్డి**

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 14:



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శవరాజకీయాలకు పెట్టింది పేరు. అధికారం కోల్పోయిన తర్వాత హత్యారాజకీయాలతో తమ పార్టీని నిలబెట్టుకోవాలని జగన్మోహన్ రెడ్డి అండ్ గ్యాంగ్ ప్రయత్నాలు చేస్తోంది. తాజాగా కర్నూలుజిల్లా, పత్తికొండ నియోజకవర్గంలో టీడీపీ నాయకులు శ్రీనును వైసీపీ నాయకులు అత్యంత కిరాతకంగా చంపి పొట్టనపెట్టుకున్నారు. రాజకీయ హత్యలు చేస్తున్నారు అని ఊరూరా తిరిగి ఏడ్చి గగ్గోలు పెడుతున్న జగన్మోహన్ రెడ్డి ఈ హత్యకు సంబంధించి ఏ సమాధానం చెబుతాడని ప్రశ్నిస్తున్నాను. వైసీపీ నాయకులు టీడీపీ నేతలను హత్యలు చేస్తుంటే, తిరిగి ఆ రక్తపు మరకలను టీడీపీ అంటగట్టేందుకు జగన్మోహన్ రెడ్డి అబద్దాలు చెబుతూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నాడు. అధికారం కోల్పోయిన జగన్మోహన్ రెడ్డి, వైసీపీ శ్రేణులు ఆ బాధను దిగమింగలేక మా పార్టీ శ్రేణులపై దాడులు, హత్యలకు పాల్పడుతున్నారు. శ్రీను కుటుంబానికి తెలుగుదేశంపార్టీ, ప్రభుత్వం అండగా నిలబడుతుంది. హంతకులు, నిందితులు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరు. హత్య చేసిన వారు, దాని వెనుక ఉన్నవారు చట్టప్రకారం అతి త్వరలో శిక్షింపబడతారు. హత్యలతో ప్రభుత్వాన్ని ఇబ్బందిపెట్టాలనే జగన్ ప్రయత్నాలకు త్వరలోనే తెరపడుతుంది.

# ప్రతిభకు పేదరికం అడ్డు రాకూడదు.!

**-అమెరికా యూత్ ఎక్స్చేంజి ప్రోగ్రామ్ కు ఎంపికైన రాష్ట్ర బాలికలు.!**

**-ప్రతిభావంతులైన విద్యార్థినులకు మంత్రి లోకేష్ చేయూత.**

**-లక్ష చొప్పున ఆర్థిక సాయం, ల్యాప్ ట్యాప్ ల అందజేత.**

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 14: ప్రతిభకు పేదరికం అడ్డుకారాదన్నది రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ సిద్ధాంతం. రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజాదర్బార్ ద్వారా తమవద్దకు వచ్చే ఎంతోమంది పేద విద్యార్థులకు మంత్రి లోకేష్ ఆపన్న హస్తం అందిస్తున్నారు. తాజాగా అగ్రదేశం అమెరికాలో యూత్ ఎక్స్చేంజి ప్రోగ్రామ్ కు ఎంపికైన ఇద్దరు ప్రతిభావంతులైన బాలికలకు లోకేష్ ఆర్థిక చేయూతనిచ్చి అండగా నిలిచారు. ఆ బాలికలిద్దరికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతులమీదుగా రూ.లక్ష ఆర్థిక సాయంతోపాటు ల్యాప్ ట్యాప్ లను అందజేశారు. ఈడ్పుగల్లులోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల ఐఐటి, మెడికల్ అకాడమీలో జంగారెడ్డిగూడెంకు చెందిన బందిల సూర్య తేజశ్రీ, రాజమండ్రికి చెందిన నత్తా ప్రదీప్తి ఇంటర్మీడియట్ చదువుతున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో సంస్కృతి, సాంప్రదాయాలపై అమెరికాలో ఏడాదిపాటు నిర్వహించే స్టడీ టూర్ కోసం యూత్ ఎక్స్చేంజి ప్రోగ్రామ్ కోసం వేలాదిమంది పోటీపడగా, దేశవ్యాప్తంగా కేవలం 30మంది మాత్రమే ఎంపికయ్యారు. అందులో రాష్ట్రం తరపున తేజశ్రీ, ప్రదీప్తి ఎంపికయ్యారు. తేజశ్రీ మిచిగాన్ స్టేట్ హొప్కిన్స్ కు, ప్రదీప్తి కాలిఫోర్నియాలోని మెరిడియన్ లో యూత్ ఎక్స్చేంజి ప్రోగ్రామ్ కు ఎంపికయ్యారు. పేద కుటుంబానికి చెందిన తమ కుమార్తెకు ఆర్థిక సాయం అందించాలని నిన్న ప్రజా దర్బార్ లో తేజశ్రీ తల్లి వినతి పత్రం సమర్పించింది. విషయం తెలుసుకున్న మంత్రి లోకేష్ వారిద్దరినీ బుధవారం సెక్రటేరియట్ కు పిలిపించి అభినందనలు తెలిపారు. ప్రోత్సాహకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా చెరో లక్షరూపాయల ఆర్థిక సాయం, ల్యాప్ ట్యాప్ లను అందించారు. యూత్ ఎక్స్చేంజి కార్యక్రమం ద్వారా భారతదేశ సంస్కృతి,సాంప్రదాయాల ఔన్నత్యాన్ని ప్రపంచానికి తెలియజేయాలని చంద్రబాబునాయుడు వారికి విజ్ఞప్తిచేశారు.



ప్రతిభావంతులైన విద్యార్థినీ విద్యార్థులు ఎక్కడున్నా తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా సూర్య తేజశ్రీ, ప్రదీప్తి మాట్లాడుతూ... ఐఎఎస్ చదివి దేశానికి సేవలందించాలన్నది తమ లక్ష్యమని అన్నారు. విజనరీ లీడర్లు చంద్రబాబు, లోకేష్ ల ను స్ఫూర్తిగా తీసుకొని లక్ష్యసాధన కోసం తాము ముందుకు సాగుతామని చెప్పారు. తమ ఆర్థిక పరిస్థితి గమనించి చేయూతనిచ్చిన మంత్రి లోకేష్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏపీలో కొత్త రేషన్ కార్డుల జారీ.!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 14:

తెలుగు రాష్ట్రాల్లో పేదలకు రేషన్ కార్డులు జారీ చేసే ప్రక్రియ మొదలైంది. తెలంగాణలో ఇప్పటికే ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించింది.అర్హులు ఖరారు చేసేందుకు మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటుచేసింది. ఇటీవలే ఈ సంఘం తొలి సమావేశం జరిగింది. ఇందులో అర్హులు ఎవరనేది ఖరారుచేశారు. ఆదాయ పరిమితి నిర్ణయించారు. ఇక మరో సమావేశంలో విధి విధానాలు ఖరారు చేయాలని నిర్ణయించారు. ఇక ఏపీలో రెండు నెలల క్రితం అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కూడా కొత్త రేషన్‌కార్డుల జారీపై దృష్టిపెట్టింది. గతంలో అమలు చేసిన చంద్రన్న కానుకలను తిరిగి ప్రారంభించాలని నిర్ణయించింది. రేషన్ కార్డుల రంగుతోపాటుగా జారీ మార్గదర్శకాలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పాత రేషన్‌కార్డుల స్థానంలో కొత్త కార్డులివ్వాలని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించింది. ఆరు నెలలుగా వినియోగంలో లేని రేషన్ కార్డులను తొలిగించాలని ప్రభుత్వం భావిస్తోంది. త్వరలోనే అధికారికంగా మార్గదర్శకాలు జారీ కానున్నాయి. వారి ఫొటోలు తొలగించాలని..ఏపీలోనూ కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన కసరత్తును ఎన్డీఏ ప్రభుత్వం మొదలు పెట్టింది. గత ప్రభుత్వం జారీ చేసిన కార్డులపైన అప్పటి సీఎం జగన్, ఆయన తండ్రి వైఎస్.రాజశేఖరరెడ్డి ఫొటోలు ముద్రించింది. అవి కనిపించకుండా చేసేందుకు కొత్త కార్డులు ఇవ్వాలని నిర్ణయించింది చంద్రబాబు ప్రభుత్వం. దీనికి సంబంధించిన డిజైన్లు పరిశీలనలో ఉన్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 1.48 కోట్ల రేషన్‌కార్డులు ఉన్నా.. వీటిలో 90 లక్షల రేషన్‌కార్డులు మాత్రమే బీపీఎల్ కింద ఉన్నట్లు కేంద్రం గుర్తించింది.. వాటికి మాత్రమే ఆహార భద్రత చట్టం కింద రాయితీ ఇస్తోంది. మిగిలిన 58 లక్షలకు పైగా కార్డులపై సబ్సిడీల ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి వస్తోంది.